REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 30-6-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 26

## హైదరాబాదు లేఖ

### ★ శ్రీ సంజీవయ్య కమ్యూనల్ జి. ఓ. పై మంత్రివర్గంలో అభిప్రాయభేదాలు
### ★ అల్లూరి బ్రహ్మానందరెడ్డి ఐక్యమయ్యేసూచన
### ★ వివాదాస్పదమైన సచివాలయ రాజకీయాలు

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులు, వెనుకబడిన జాతులకు ఉద్యోగాలలోను, ఉద్యోగ ప్రమోషన్లలోను నిర్ణీత స్థానాలు కేటాయిస్తూ మే 4 తేదిన ఆంధ్ర ప్రభుత్వం జారీ చేసిన "సాంఘిక కమ్యూనల్ జి. ఓ." మంత్రివర్గంలో క్రొత్త పేచీలకు, విభేదాలకు కారణమౌతున్నది.

పాలసీకి సంబంధించిన యీ ప్రధానమైన జి. ఓ. ను మంత్రిమండలిలో ప్రవేశపెట్టకుండా, కనీసం నగరంలో ఆనాటికి అందుబాటులో వున్న మంత్రులతోనైనా సంప్రదించకుండా, కడకు యీ 'సంజీవయ్య మంత్రివర్గానికి మూలస్తంభం' అనదగు శ్రీ అల్లూరితో కూడా మాటమాత్రమైన అనకుండానే ముఖ్యమంత్రి సంజీవయ్య యీ క్రొత్త కమ్యూనల్ జి. ఓ. ను జారీచేశారట.

జి. ఓ. జారీచేయించటంలో ముందు—వెనుకలు జాగ్రత్తగా ఆలోచించాలనీ, సుప్రీం కోర్టుతీర్పు పూర్తిపాఠం తెప్పించి, అన్ని దృక్పథాలనుంచి సాకల్యంగా పరిశీలించి, మరీ జారీచేయదగునని గవర్నరు సలహా యిచ్చారని కూడా రాజకీయవర్గాలలో వదంతి. ఆ సలహానుకూడా త్రోసిరాజని, "జగ్జీవనరాం ప్రాబల్యం" అనే అభిప్రాయ బలంతో, ఎవ్వరినీ సంప్రదించకుండానే యీ "సంజీవయ్య కమ్యూనల్ జి. ఓ." జారీ అయిపోయిందట.

ముఖ్యంగా జి. ఓ. పై యెవ్వరికీ అట్టే పట్టింపులేదు. ఉన్నా, యెక్కడ అకీర్తి పాలవుతామోనని యెవరికివారు వినాయకుని బొజ్జలో త్రేలు పెట్టివచ్చినట్లు గప్ చుప్ గా వున్నారు. ఎన్నికలకుముందు, మంచి అదను కనిపెట్టి, యెవ్వరు అదేమని నోరుతెరచి ప్రశ్నించటానికి వెరచేసమయాన, సంజీవయ్య జి. ఓ. జారీఅయింది. ఒక్క మాజీమంత్రి శ్రీ తిమ్మారెడ్డితప్ప మరెవ్వరూ యింతవరకు ఆ జి. ఓ. పై వ్యతిరేకాభిప్రాయం వ్యక్తపరచలేదు. యెవరికివారు తిమ్మారెడ్డి సత్యాన్ని వెల్లడించాడని అనేవారేగాని, బయటపడి సెహబాస్ అనేవారు యీ రాజకీయ 'అకాలంలో' యెవ్వరూ కన్పించడంలేదు.

జి. ఓ. లో నూతన ఉద్యోగ నియామక విషయాలలో స్థానాలు కేటాయింపుకట్ల ఎవ్వరు వ్యతిరేకతను వెలిబుచ్చలేకుండా ఉన్నారు. వచ్చిందల్లా కేటాయించిన స్థానాలకు ఆయావర్గాల అభ్యర్థులు లభించనపుడు, యితరులతో భర్తీచేయకుండా రెండేళ్లపాటు ఖాళీగా వుంచాలన్న జి. ఓ. భాగానికి; అట్లే ప్రమోషన్ సందర్భాలలో సామర్థ్యత, అనుభవములను పరిగణనచేయక, కులవర్గ ప్రాతిపదికపై ప్రమోషన్ స్థానాలలోకూడా నిర్ణీతస్థానాలు కేటాయించాలన్న జి. ఓ. భాగానికి ముఖ్యంగా అందరూ వ్యతిరేకత వెలిబుచ్చుతున్నారు. ఈ రెండు జి. ఓ. భాగాలవల్ల పరిపాలనావ్యవస్థ పాటవం, సమర్థత దెబ్బతింటుందనే కారణం చూపుతున్నారు. ఈ వాదం అన్నివర్గాల రాజకీయనాయకులకు నచ్చినట్లే తోస్తున్నది.

ఇలాంటి ప్రధానమైన జి. ఓ. ను మంత్రివర్గంలో చర్చించకుండా జారీచేయటం ముఖ్యమంత్రి చేసిన మహాపరాధంగా యీనాటి

—కొరవ 12-వ పేజీలో.



రాష్ట్రంలో ప్రాథమిక విద్య నిర్బంధం గావింపబడింది: సమాజాభివృద్ధి కార్యక్రమం అమలులోవున్న ఒకగ్రామంలో చక్కనిభవనంతో, చిన్నపిల్లలతో కళకళలాడుతున్న పాఠశాల

## సర్దార్ బలదేవ సింగ్ మరణం

స్వాతంత్ర్యానంతరం ప్రప్రథమ భారత రక్షణశాఖామాత్యులుగా పని జేసిన సర్దార్ బలదేవసింగ్ గుండె పోటుతో 29 తేది ఢిల్లీలో హఠాత్తుగా మరణించారు. శ్రీ బలదేవ సింగ్ వయస్సు 59 సంవత్సరాలు.

## శ్రీ లచ్చన్న కాంగ్రెస్ ప్రవేశపు వార్త సత్యదూరమట

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న కాంగ్రెసులో ప్రవేశించే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయని 16–6–61 తేది సంచికలో 'జమీన్ రైతు' హైదరాబాదు విశేషకరి వ్రాసిన వార్తపై, అది సత్యదూరమైనదని, నిరాధారమైనదని, అది తనకెంతో బాధకలిగించిందని శ్రీ లచ్చన్న కొందరి మిత్రులముందు వెలిబుచ్చడం జరిగిందట. ఆ విషయాన్ని మాకు తెలియజేయమన్నారట కూడా. వాస్తవంగాని విషయాన్ని ప్రకటించవలసి వచ్చినందుకు, శ్రీ లచ్చన్నగారి హృదయం నొప్పించినందుకు విచారిస్తున్నాము.

కేవైనా నమ్మదగిన కొన్ని సంఘటనలను బట్టి రాజకీయ వూహాగానాలు జరిగి, అవి యదార్థము కానక్కరదు. వెంటనే ఖండించడం అనుసరించదగినది, అనుసరిస్తున్న పద్ధతి. ఊహాజనితమైన నిర్ణయాలతోచి వార్తలను ప్రకటించడం సవ్యమైన సాంప్రదాయం కాదనేది వాస్తవమే అయినా; అన్ని సందర్భాలలో, ముఖ్యంగా ఆంధ్ర రాజకీయాలలో, యిది సాధ్యమా? సాధ్యమైనా ప్రయోజనకరమా? అనేదికూడా ఆలోచనీయాంశాలుగా వుంటాయి. డాక్టరు హరేకృష్ణ మెహతాబ్ మర్యాదకొరకు శ్రీ రాజగోపాలాచారిగారిని కలుసుకుంటే, వారు స్వతంత్రపార్టీలో చేరనున్నారని దినపత్రికలన్నీ ప్రముఖంగా ప్రకటించినవి. కాని తర్వాత డాక్టరు మెహతాబ్ ఆ వార్తను ఖండించారు. పత్రికలవారు ఆ విధంగా వూహించుటకు అవకాశముండినది; మెహతాబ్ ఖండించుటకు స్వేచ్ఛ వుండినది కాబట్టి యదార్థం వెంటనే తేలిపోయింది. ఈ విధంగానే లచ్చన్నగారి వార్తకు సంబంధించి కూడా 'వాహిని' అది అసత్యమని ఖండించి వుంటే సంతోషించేవారము, అది గౌరవప్రదంగా వుండేదికూడా. కాని ఆ పత్రిక వారెందుకో విమర్శకులను అసభ్యకరమైన దూషణలకు దిగారు. తిట్లు, దూషణలు ప్రతి ఒక్కరు చేయగలిగివుంటారు. కాని సభ్యత కొందరిని ఆ పనికి నివారిస్తుంది; కొందరు దానికి విలువివ్వరు. ఆ దూషణకర్తకు (రంగాగారి 'వాహిని'కి గాదు) మేము చెప్పగలిగింది యింతకంటే లేదు.

—సం. జ. రై.

... నిర్మల ...

## కాఫీపొడి - కాఫీగింజలు

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రామ్సు | రూ. 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రామ్సు | 3—00 |
| హోటలు కాఫీపొడి | 400 గ్రామ్సు | 2—75 |

ప్యాకింగు : 400; 200; 100; 50 గ్రాముల్లో దొరకును.

| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | రూ. 5—40 |
| ,, "A" బద్ద ,, | 1 కిలో | 5—10 |
| రోబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |

పై ధరలపైన సేల్సుటాక్సులేదు - వ్యాపారస్తులకు మంచికమీషన్.

గ్రామ్సు : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు




- ఇక అంగోలా కాంగోను మించిపోయింది
- కాంగోరథం కాస్త పాటున పడింది
- స్వతంత్ర ఆఫ్రికారాజ్యాల సమాఖ్యకు ఆలోచన
- వియన్నాతర్వాత రష్యా-అమెరికా హెచ్చరికలు
- ప. బెర్లిన్ పాశ్చాత్యుల ప్రతిష్ఠకు ప్రాణతుల్యం

అంగోలాలో అగ్నిమంటలు భగ్గుమన్నవి. బ్రతికిన మనుష్యులను కాలే, కాలే పొదలలో పారేసి చంపుతున్నారు. పోర్చుగీసు పరిపాలకుల దురంతం ఇట్లా నడుస్తావుంటే, లోకం పట్టించుకోలేదు. ఎవరిగొడవల్లో వారు పడి వున్నారు.

కాంగో, లావోస్ గొడవల్లో, వియన్నా కలయిక తర్వాత సందరగోళంలో అగ్రరాజ్యాలు మునిగివున్నవి. యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో చేర హడావిడిలో బ్రిటిష్ సేన కొట్టుకలాడుతున్నది.

తూర్పు ఆఫ్రికా సమాఖ్య గొడవలో ఆ ప్రాంతపు ఆఫ్రికా నాయకులు పడి వున్నారు. ఘన నాయకుడైన ఉంక్రుమా, అరబ్ సమాఖ్య (ఇందులోని ఉత్తర ఆఫ్రికా సీమ) నియంత నజర్ తటస్థుల శిఖరాగ్రసభ ఏర్పాట్లలో వున్నారు.

ఈలోగా అంగోలాలో ఎదురు తిరిగిన జాతీయ వాదులను, వారి ననుసరించే వారినీ, ఇంకా అనేకమంది నిర్దోషులను పోర్చుగీసు వారు కన్పించినవారిని కన్పించినట్లు కాల్చేస్తున్నారు.

అక్కడి హత్యాకాండను గూర్చి లోకానికి తెల్పింది నల్లవారి సంఘాల ప్రచారకులు కారు. ఆంగ్లేయ క్రయిస్తవ ధార్మికసంఘాల వారు అక్కడ జరిగే హత్యాకాండను భరించలేక, తమ సంస్థల సాయంపొందే జనంకష్టాన ఇదేమన్యాయమని అడిగితే, అధికార్లు వారిని తరుమగొట్టినారు. ఆ ధార్మికులు అంగోలాలో జరిగిన వృత్తాంతమంతా ఆంగ్లసీమకు వచ్చి పత్రికాముఖాన వెల్లడించినారు.

అంగోలాకు వెళ్ళి పరిస్థితిని పరిశీలించడానికి ఐరాసలో ఒక సంఘాన్ని వేశారు. ఆ సంఘం అంగోలాకు పోకముందే, పోర్చుగల్ అధికార్లు దురంతానికి పూనుకున్నారు. వారి ఏర్పాట్లు కొంతకాలంక్రితమే ప్రపంచానికి తెలుస్తావుండినవి.

కాగా బ్రిటిష్ సీమకేల టోరీప్రభుత్వం గుడ్డిగా పోర్చుగల్ ప్రభుత్వంతో పొత్తు పెట్టుకొని, బ్రిటిష్‌నావికాకేంద్రాన్ని పోర్చుగల్ తర్ఫీదుకొరకు పంపింది. దేశం దీనిని సహించలేదు. ఈ దెబ్బకు తట్టుకోలేక ప్రభుత్వ పక్షాన ఏవేవో కుంటిసమాధానాలివ్వబడినవి.

పోర్చుగల్ అధికార్లు తమ కాలనీలలో కొంచెం మంచిపద్ధతుల నవలంబించవలెనని ఆంగ్లప్రభుత్వం హితబోధ చేసింది—లోలోపల. కాని ప్రయోజనం లేకపోయింది.

ఇక అంగోలా కాంగోను మించిపోతుంది. రెండూ ఇరుగుపొరుగుననే వున్నవి.

* * *

కాంగోలో పార్లమెంటుపద్ధతిలో పాలించడానికి గిజెంగాపక్షం సిద్ధమైనది. కాసావూబుపక్షం, గిజెంగా పక్షం (లుముంబా తర్వాత 'ప్రధాని' యైనాడు గిజెంగా) రెండూ ఐరాసపై ఒత్తిడిచేసి, షోంబేను ఒప్పించి పార్లమెంటులో అతడి కాటాంగా ప్రభుత్వం పాల్గొనేటట్లు చేయవలెనని కోరినవి.

ఎట్లయితేనేమి, కాంగోరథం కాస్త పాటున పడ్డది. లుముంబా త్యాగం వృధాపోలేదు.

* * *

కీన్యాలో శాంతిఏర్పడుతున్నది. కాదూ-కానూ, రెండు జాతీయపక్షాలు కీన్యాపితృ మహానాయకుడైన కిన్యాట్టా మాటవిని తగవులుమాని, స్వరాజ్యం సత్వరంగా కావలెనని కోరినారు. స్వరాజ్యం రాగానే, రెండు పక్షాలు కలిసి కృషిచేయగలవు. ఇష్టమైతే ఒకటి అధికారంలో, ఒకటి ఎదటి పక్షంలో వుండవచ్చు.

ఆవైపున టాంగన్యికా, యుగాండా, జాంజిబార్ సీమల స్వపరిపాలనకథ సత్వరంగా నడుస్తున్నది.

కాని ఇవన్నీ తూర్పు ఆఫ్రికా ప్రాంతానికి చెందినవి గనుకనూ, ఇవి కేవలం వేరుగా వుంటే పరిపాలన కష్టం గనుకనూ, ఒకసారి వేరుగా స్వాతంత్ర్యమిచ్చి మళ్ళీ కలియమంటే కుదరదు గనుకనూ, ఇప్పుడే తూర్పు ఆఫ్రికా స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల సమాఖ్య తతంగాన్ని ఆఫ్రికా ప్రజానాయకుల సమ్మతితో ఇప్పుడే చేయవలెనని అందరిలో ఆలోచనలు జరుగుతున్నవి.

* * *

అమెరికా, రష్యాలు వియన్నా తరువాత, క్రమేపీ, గట్టిగానే ఒండొరులను తిట్టుకుంటున్నవి.

"మీది ఎదురులేని శక్తి. మిమ్మల్నడిగేవాడూ, పెట్టేవాడూ లేడు. మీరేంచేసినా చేస్తారు" అని అమెరికన్లు రష్యన్లను నిందించారు. "మీరు సామ్రాజ్యవాదులు—అందువల్లనే మీరు రాజీకి రావడంలేదు" అని రష్యన్ల సమాధానం.

అణ్వస్త్ర ప్రయోగవిరమణను, నిరాయుధీకరణను ముడిపెట్టి రష్యా ఆలస్యం చేస్తున్నదని అమెరికా ఆరోపణ. కాదు కాదు—రష్యా సూచించినదే సరియైన మార్గం—రాజీ యిష్టం లేకే గనుక అమెరికా అట్లా అంటున్నదని రష్యా జవాబు.

రాజీ కుదరకపోతే, అణ్వస్త్ర ప్రయోగాన్ని పునఃప్రారంభిస్తామని అమెరికన్లన్నారు. అట్లయితే, తామేమీ తక్కువ తినలేదనీ, తామూ తిరిగి అట్లే ఆరంభిస్తామనీ, అప్పుడు నష్టం ఎక్కువ ఎవటివారికేననీ రష్యానేత ప్రకటించాడు.

రాజీ కుదరనందున, అమెరికా చాల ధనవ్యయంతో మిలిటరీ మీద ఖర్చు పెడుతున్నదనీ,



క్రుశ్చేవ్—కెన్నడీ ప్రథమ సమాగమం (వియన్నా)

అట్లయితే రష్యాకూడా ఆ మార్గాన్ని అనుసరిస్తుందనీ క్రూశ్చేవ్ హెచ్చరించాడు.

గతయుద్ధంలో నాజీలనెదిరించి తమతో కలిసినందుకు అమెరికన్లనూ, పాశ్చాత్యులను రష్యాప్రముఖులు అభినందించారు. కాని నేడు అమెరికా అవలంభిస్తున్న వైఖరి మంచిది గాదన్నారు.

చివరకు, కెన్నడీ—ఐసెన్‌హోవర్ ప్రభుత్వాలకు భేదమేమిటిలోయ్! అనికూడా రష్యాప్రముఖులు బహిరంగంగా పలికే స్థితి వచ్చింది.

దీని పర్యవసానం బెర్లిన్ కథలో తెలుస్తుంది.

* * *

బెర్లిన్ నగరంలోనికి అమెరికా పక్షీయులు ఆఖరునవచ్చి ఆక్రమించుకున్నారనీ, యాల్టాఅగ్రిమెంటు ప్రకారం రష్యన్లతో బాటు విజేతలుగా వారికి బెర్లిన్‌లో స్థానం దొరికిందనీ, అందువల్ల, ఇక శీఘ్రమే బెర్లిన్ వదలి వారు వెళ్ళడం మంచిదనే ధోరణిలో రష్యా ప్రముఖులంటున్నారు.

ఈ సంవత్సరాంతానికి పాశ్చాత్యులతో సమాధానం కుదరకపోతే రష్యా తూర్పు జర్మనీతో శాంతిసంధిని చేసుకుంటుంది (యుద్ధానంతరం జరగవలసిన శాంతిసంధి జర్మనీలో ఇంతవరకు జరగలేదు). అట్లా జరిగితే పశ్చిమ బెర్లిన్‌నగరం తూర్పు జర్మ

—కొరవ 11-వ పేజీలో

ENROLL EARLY                ENSURE SUCCESS

ఓవర్సీరు-డ్రాఫ్ట్సుమెన్ కోర్సునకు

**** తగు శిక్షణ యివ్వబడును ****

S. S. L. C. ప్యాసైనను ఫేల్ తప్పినవారు అర్హులు. ఆంధ్ర—మద్రాసు ప్రభుత్వ ఇంజనీరింగ్ పరీక్షలకు శిక్షణ యివ్వబడును. ఉద్యోగస్థుల సౌకర్యాలనుగా తరగతులు ఏర్పాటు చేయబడినవి. అడ్మిషన్లు ప్రారంభింపబడినవి.

ప్రాస్పెక్టసు 0-50 న. పై. రుసుం చెల్లించిన పొందగలరు.

Matric; P. U. C; S. S. L. C. తరగతులకుకూడ శిక్షణ యివ్వబడును.

ది మాడరన్ ఇంజనీరింగ్ అండ్ ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్ - పొగతోట - నెల్లూరు

శ్రీ శ్రీనివాస యాత్రా స్పెషల్ సర్వీస్,

హెడ్డాఫీసు—నెల్లూరు

6-8-61 నెల్లూరునుండి టూరిస్టుక్యారేజి బయలుదేరును

45 రోజులు కాశీ, కాశ్మీరు ద్వితీయ ఉత్తరదేశ యాత్ర

రైలుచార్జి, రెండుపూటలు భోజనము, కాశ్మీర్ బస్‌చార్జి, ఉదయం టిఫిన్‌తో సహా సీటు 1-కి } రూ. 400 లు

15—8—61 తేది బొంబాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వైభవమును చూడనగును

☞ ఆలసించక సీట్లను త్వరపడి రిజర్వుచేసుకొనుడు

వివరములకు:- శ్రీ శ్రీనివాసా యాత్రా స్పెషల్ సర్వీస్, 16/93, సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు.

# ఇతర జిల్లాలు

## ఆంధ్రకు గుల్హాతీకమిషన్ పునరాగమనం: వివరాల సేకరణ

★

## 1951 ఒప్పందం తిరుగదోడబడే ప్రమాదమున్నదా?

కృష్ణా, గోదావరి నదీజలాల పునఃపరిశీలనకు కేంద్రప్రభుత్వం నియమించిన గుల్హాతీ కమిషన్ సభ్యులు యీవారం విజయవాడ, ధవళేశ్వరం ప్రాంతాలను సందర్శించారు. కమిషన్ సభ్యులవెంట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ఇంజనీయరు సలహాదారుడు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్, ఇరిగేషన్ చీఫ్ఇంజనీరు శ్రీ ఏ. ఆర్. వెంకట్రామన్, నాగార్జునసాగర్ చీఫ్ఇంజనీరు శ్రీ జి. ఏ. నరసింహారావు, విజయవాడసర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ సి. కృష్ణారెడ్డి, ధవళేశ్వరంప్లాను సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ సి. కృష్ణారావు వున్నారు.

మొదట కృష్ణాబారేజివద్ద కృష్ణానదిలో ప్రవహించే నీటివివరాలు, కాల్వలగుండా ప్రవహించే నీటివివరాలు, సీతానగరంవైపున పశ్చిమడెల్టా మెయిన్ కాల్వ వివరాలను, పబ్లిక్ వర్క్సుశాఖ నిర్వహించే లెక్కలపుస్తకాలనుబట్టి, 1894 నుండి యిప్పటివరకు సేకరించారు. విజయవాడ ఆనకట్టవద్ద కృష్ణానదిలో ప్రతిసంవత్సరం సగటున 1715 శతకోటి ఘనపుటడుగులనీరు ప్రవహిస్తుందనీ, కృష్ణా రెండుడెల్టాలలోను కలిపి 15 లక్షల ఎకరాలు సాగవుతాయని, ఈభూమి సాగుకుగాను 250 శతకోటి ఘనపుటడుగులనీరు కావల్సివుంటుందని తెలుస్తున్నది.

ఆతర్వాత గుల్హాతీకమిషన్ సభ్యులు ధవళేశ్వరానికి బయలుదేరివెడుతూ, దారిలో ధవళేశ్వరంనుండివచ్చే గోదావరి కాల్వ, కృష్ణా హైలెవల్ కాల్వలో కలిసేచోట ఏలూరు లాకులను సందర్శించారు. అక్కడ ట్రాఫిక్ రిజిస్టర్లను, ట్రాఫిక్ తీవ్రతను పరిశీలించారు. తర్వాత విజ్జేశ్వరంవద్ద కొంతసేపు ఆగి గోదావరిప్రాంతీయమైన పశ్చిమ ఆనకట్ట హెడ్‌ప్లాన్‌లను పరిశీలించారు. ఇక్కడ గోదావరి నదీప్రవాహం లెవల్ 39.58 అడుగులు. ఇక్కడ 1,996 శతకోటి ఘనపుటడుగులు ఏటా నదీప్రవాహం వుంటున్నదని తెలుస్తున్నది. ఈ ఆనకట్టకు 246 తలుపులున్నవి. ఆనకట్ట మట్టానికి 3.3 అడుగులక్రింద నీటి మట్టం వుండినది.

ఆటుపిమ్మట "విక్టోరియా" పడవనెక్కి గుల్హాతీకమిషన్ సభ్యులు, మన యింజనీర్లు గోదావరినిదాటి ధవళేశ్వరంచేరారు. దారిలో కొంతసేపు బొబ్బర్లంకవద్దఆగి గౌతమి ఆనకట్ట కలుజుపై అతివేగంతో ప్రవహించే గోదావరి ప్రవాహాన్ని చూచారు. ఇక్కడ నదీప్రవాహం 9928 క్యూసెక్కులని తెలిసింది. ఈ ఆనకట్టకుగూడ 225 వట్టర్లున్నవి.

ధవళేశ్వరంవద్ద గోదావరినది ఆనకట్టలను, కలుజులను, క్రొత్తగా బిగించబడుతున్న ఆరడుగులఎత్తు (ఒక్కొక్కటి 100 అడుగుల పొడవు వుండి) తలుపులుబిగించేపనిని గుల్హాతీ కమిషన్ సభ్యులు పరిశీలించారు. ఇక్కడ నదీప్రవాహం 6945 క్యూసెక్కులని తెలుసుకున్నారు. ధవళేశ్వరంవద్ద 11,849 అడుగుల పొడవు గోదావరి ఆనకట్టను కే. ఏ. ఆర్థర్ కాటన్ నిర్మించారు. ఇది సముద్రమట్టానికి 38.75 అడుగులఎత్తుగ వుంది. గోదావరి డెల్టాక్రింద, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలలో, మొత్తం 11 లక్షల ఎకరాలు సాగవుతున్నవనీ, యీ భూమి సాగవడానికి 250 శతకోటి ఘనపుటడుగులనీరు అవసరమని మనయింజనీర్లు చెప్పారు.

తర్వాత రాజమండ్రినుండి మద్రాసుమీదుగా బెంగుళూరుకు గుల్హాతీ కమిషన్ సభ్యులు వెళ్లారు.

ఈ రెండునదులమీద నిర్మించాలనుకుంటున్న ప్రాజెక్టుల ప్రాంతాలను చూడడానికి సెప్టెంబరు నెలలో మనరాష్ట్రానికి తిరిగివస్తామని చెప్పివెళ్లారు.

కృష్ణా, గోదావరి నదులలో వివిధ్రకకాలలో యెంతెంతనీరు ప్రవహిస్తున్నదీ, వివిధ రాష్ట్రాలలోని ప్రాజెక్టులకు ఎంత నీరు అవసరమయ్యేది నిర్ధారణచెయ్యడం, గోదావరి నీటిని కృష్ణలోకి మళ్లించడం సాధ్యమా అనే అంశాన్ని తమ కమిషన్ తేల్చవలసివుందని చెప్పారు.

కృష్ణా గోదావరి జలాల తంతకం విషయంలో 1951 సంవత్సరంలో ఆయారాష్ట్రాల మధ్యజరిగిన ఒప్పందంతో తమ కమిషన్‌కు ఎలాంటి సంబంధం లేదనీ, శ్రీ గుల్హాతీ చెప్పినప్పటికీ, అనేకచోట్ల యీ రెండునదులలో ఎంతనీరు ప్రవహిస్తున్నదీ యీ కమిషన్ సమగ్ర నిర్ధారణ జరుపుతున్నదానినిబట్టి; అసమగ్రమైన నదీజలాల వివరాల ఆధారంగా 1951 ఒప్పందం జరిగినట్లు, దానిని సవరించా—

— కొరవ 8-వ పేజీలో



అమెరికాలో భారతరాయబారిగా ఉద్యోగ విరమణచేసి అధ్యక్షుడు శ్రీ కెనడీవద్ద సెలవుతీసుకొంటున్న శ్రీ యం. సి. ఛాగ్లా.

# పల్లెలు

## నార్త్ మోపూరు ధాన్యాగారాలు

## 31 వేల రూపాయల భవనాలకు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారిచే ప్రారంభోత్సవం

1951 సంవత్సరం ప్రారంభింపబడి, శ్రీ కాకాణి వేణుగోపాలరెడ్డిగారి నిస్వార్థము, సేవాపూరితము, ఆదర్శవంతమైన అధ్యక్షత క్రింద రైతులకు పరపతిసౌకర్యాలను కల్గిస్తూ, నిర్మొగమాటంగా వసూళ్లుజరిపి సెంట్రల్ బ్యాంకుకు చెల్లుగడుతూ, 'ఏ' క్లాసు సొసైటీగా పురోభివృద్ధిగాంచిన నార్త్ మోపూరు సహకార పరపతిసంఘంవారు నిర్మించిన నూతన ధాన్యాగారాలకు, సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు 26 తేది సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు.

400 పుట్ల ధాన్యం నిల్వచేసే అవకాశం గల ఈ పడిగిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వం ఋణరూపంగా 15 వేలు, విరాళంగా 7,500 లు యిచ్చింది. ఇదిగాక సంఘం 6,500 లు భరించింది; అధ్యక్షుడు శ్రీ వేణుగోపాలరెడ్డిగారు 2,500 లు విరాళమిచ్చారు. మొత్తం 31 వేలరూపాయల వ్యయంతో, ఆర్. కె. చారిటీస్‌వారిచ్చిన 72 అంకణాల స్థలంలో, వాచ్‌మెన్ నివాససౌకర్యం, కాంపౌండు గోడ, గేటులతో సుందరంగా, సౌకర్యయుతంగా శివాలయం సాన్నిధ్యంలో వెలసింది యీ ధాన్యాగారం. చోటు యిచ్చినందుకు కృతజ్ఞతగా ఈ ధాన్యాగారాలకు ఆర్. కె. చారిటీస్ పేరు పెట్టబడింది.

ఈ ప్రారంభోత్సవ సభకు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సొసైటీఅధ్యక్షులు శ్రీ కాకాణి వేణుగోపాలరెడ్డి శ్రీ రామిరెడ్డి, దశరథరామిరెడ్డిగారలను పూలాలంకృతులనుచేసి, సొసైటీ పది సంవత్సరాల సేవా నివేదికను, శ్రీ దశరథరామరెడ్డిగారికి స్వాగత పత్రాన్ని సమర్పించారు.

ఆదర్శవంతంగా పనిచేస్తూ, ప్రజలలో గౌరవాన్ని, సెంట్రల్ బ్యాంకులో పరపతిని

—కొరవ 8-వ పేజీలో.


## పురుషత్వమిచ్చే పదార్థాలు!

* * * * * *

| | |
|---|---|
| ఆఫ్రికాడ్సు - | స్పెషల్ బ్రెడ్ - |
| అతిపండ్లు - | డ్రాక్షబన్ - |
| చెర్రిఫ్రూట్సు - | ప్లమ్‌కేక్ - |
| పెద్దద్రాక్ష - | బటర్‌బిస్కట్సు - |
| బాదం - అక్రోట్ - | క్రీమ్‌రోల్సు - |

పూర్ణా బిస్కట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట ★ నెల్లూరు

(Tel : 294)

